V3 NEWS

www.vishvambhara.com

తెలుగు దినపత్రిక

# ప్రజా విశ్వంభర

అక్షరం సాక్షిగా..

మంగళవారం
30-12-2025

సంపుటి : 01 | సంచిక : 169 | పేజీలు : 12 | వెల : 5/-  తెలంగాణ / ఆంధ్రప్రదేశ్



విశ్వంభర దినపత్రిక పాఠకులకు, వీ3 న్యూస్ ఛానల్
వీక్షకులకు వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు



# సారొచ్చారు.. వెళ్లారు..

## మూడు నిమిషాల్లోనే అసెంబ్లీలో ప్రతిపక్షనేత
## కేసీఆర్ ఆరోగ్యాన్ని వాకబు చేసిన సీఎం రేవంత్

- జీరో అవర్ లో పలు సమస్యలను సభ దృష్టికి తీసుకెళ్లిన ఎమ్మెల్యేలు
- జనవరి 2 కి సమావేశాలను వాయిదా వేసిన స్పీకర్
- కేసీఆర్‌తో రేవంత్ రెడ్డి మ్యాచ్ ఫిక్సింగ్? ..
- బీజేపీఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్‌రెడ్డి
- కేసీఆర్ నేల జీతం కోసం అసెంబ్లీకి వచ్చి వెళ్లారు: విప్ బీర్ల ఐలయ్య

**విశ్వంభర, తెలంగాణ బ్యూరో :**

తెలంగాణ శాసనసభ శీతాకాల సమావేశాలు సోమవారం అంచనాలకు భిన్నంగా ప్రారంభమయ్యాయి. సుమారు 9 నెలల విరామం తర్వాత అసెంబ్లీకి హాజరవుతున్న ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సభలో గంటల తరబడి ఉండి ప్రభుత్వాన్ని నిలదీస్తారని అందరూ భావించారు. కానీ, ఆయన కేవలం 3 నిమిషాల్లోనే తన పర్యటనను ముగించి వెనుదిరగడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. సాధారణంగా సభ ప్రారంభమయ్యాక సభ్యులు వస్తుంటారు. కానీ ఈరోజు కేసీఆర్ మిగతా సభ్యులందరికంటే ముందుగానే అసెంబ్లీ హాల్‌లోకి చేరుకున్నారు. ఆయన తన సీటులో కూర్చున్న కొద్దిసేపటికే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సభలోకి వచ్చారు. నేరుగా కేసీఆర్ వద్దకు వెళ్లిన ముఖ్యమంత్రి, ఆయనతో కరచాలనం చేసి మర్యాదపూర్వకంగా పలకరించారు. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పలువురు మంత్రులు, ఎమ్మెల్యేలు కూడా కేసీఆర్‌ను కలిసి అభివాదం చేశారు.సభ ప్రారంభమైన వెంటనే సభలో ఉత్కంఠ నెలకొంది. అయితే, ఊహించని విధంగా కేసీఆర్ అటెండెన్స్ రిజిస్టర్‌లో సంతకం చేసి, సభ ప్రారంభమైన కేవలం 3 నిమిషాల్లోనే బయటకు వచ్చేశారు. ఎమ్మెల్యేగా అనర్హత వేటు పడకుండా ఉండాలంటే కనీసం ఆరు నెలలకు ఒకసారి అసెంబ్లీకి హాజరు కావాల్సి ఉంటుంది. కేవలం ఆ సాంకేతిక కారణం కోసమే ఆయన వచ్చి వెళ్లారా? అనే చర్చ మొదలైంది. అసెంబ్లీ నుంచి నేరుగా బంజారాహిల్స్‌లోని తన నంది నగర్ నివాసానికి.. మిగతా2లో...

# రేవంత్ సీఎం అయ్యాక పత్తి రైతు చిత్తు

- సోయా రైతులను పట్టించుకునే వాళ్లు లేరు
- రాష్ట్రంలో రైతుబంధు పాలన పోయి రాబంధు పాలన వచ్చింది
- కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు అయినా ఇప్పటికీ ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు
- పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు తమ పార్టీకే అండగా నిలిచారు
- మరో రెండేళ్ల తర్వాత కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుంది
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

2



చిన్న సినిమాలు, నటులను
# ప్రోత్సహిస్తున్నాం

- "బతుకమ్మ యంగ్ ఫిల్మ్ మేకర్స్ ఛాలెంజ్"యువత మేధస్సుకు,సృజనాత్మకతకు గొప్ప వేదిక
- దేశంలోనే ఎక్కడా లేని విధంగా ఒక అద్భుతమైన ప్రయోగానికి శ్రీకారం చుట్టాం
- మీరంతా ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య ఒక చైతన్యవంతమైన వారధిలా నిలిచారు.
- అవార్డుల ప్రదానోత్సవంలో మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి

2



# తిరుమలలో సీఎం రేవంత్ రెడ్డి కుటుంబం



2

# ప్రతిపక్ష నేతగా ఉన్న కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కావాల్సిందే

- ఆయన రావడం ఏదో గొప్ప విషయంలా చూపించడం సరికాదు
- బీజేపీలో కొందరు లీక్ వీరులు వీక్ కాక తప్పదు
- పార్టీ క్రమశిక్షణ, సిద్ధాంతాలకు అనుగుణంగా పనిచేయాలి
- రాష్ట్రంలో వచ్చే నెలలో నితిన్ నబీన్ పర్యటన జరగనుంది
- రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రాంచందర్ రావు

2



చట్టసభలు ప్రజాస్వామ్యానికి
# ప్రతీక

- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు
- చట్టసభల గౌరవాన్ని, ఔన్నత్యాన్ని పెంచేలా సభలు నిర్వహిద్దాం
- మంత్రి శ్రీధర్ బాబు

**విశ్వంభర, హైదరాబాద్ :**

శాసన మండలి,శాసనసభ రెండు చట్టసభలు ప్రజాస్వామ్యానికి ప్రతీకలని సభ్యుల ప్రశ్నలకు సంతృప్తికరంగా సమాధానాలు చెప్పాల్సిన బాధ్యత ముఖ్యమంత్రి, మంత్రులపై ఉంటుందని సభలు జరుగుతున్న నేపథ్యంలో సీనియర్ అధికారులు అంతా అప్రమత్తంగా ఉండాలని, పారదర్శకంగా, వేగంగా మంత్రులకు, సభ్యులకు సమాచారం అందించాల్సి ఉంటుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం సాయంత్రం శాసనసభ ప్రాంగణంలోని మొదటి సమావేశ మందిరంలో మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు తో కలిసి సీనియర్ అధికారులతో సమావేశం నిర్వహించారు. అత్యంత ప్రజాసామికంగా సభ జరపాలని ప్రభుత్వం సీరియస్ గా ఆలోచన చేస్తుందని, ప్రజలకు, సభ్యులకు జవాబుదారీగా ఉండాలన్న దృఢ సంకల్పంతో ప్రజా ప్రభుత్వం ఉన్నందున అధికార యంత్రాంగం యావత్తు.. మిగతా2లో...



అక్షర జాతరకు
# రికార్డు నీరాజనం!

- ముగిసిన హైదరాబాద్ బుక్ ఫెయిర్.. 16 లక్షల మందితో సరికొత్త చరిత్ర
- సెల్ ఫోన్ల కంటే పుస్తకాలకే యువత మొగ్గు
- యువత ఇంత పెద్ద ఎత్తున తరలిరావడం సమాజ మేధో అంతర్మథనానికి నిదర్శనం
- రాజ్యాంగాన్ని 'పాకెట్ సైజు'లో సామాన్యులకు అందించాలి: జస్టిస్ సుదర్శన్ రెడ్డి

2




ప్రభుత్వ పథకాలను
# ప్రజల్లోకి తీసుకెళ్లండి

- భూ సమస్యల పరిష్కారం కోసం భూ భారతి చట్టాన్ని తెచ్చాం
- కేంద్రీకృతమై ఉన్న రెవెన్యూ సేవలను వికేంద్రీకరణ చేశాం
- గ్రామాల్లో రెవెన్యూ సేవలకోసం జీపీఓలను అందుబాటులోకి తెచ్చాం
- మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి

2



# ఎక్సైజ్ శాఖ ప్రతిష్ట పెరిగేలా.. అధికారులు పనిచేయాలి

- కల్తీ మద్యం, అక్రమ మద్యం, మాదకద్రవ్యాలపై ఉక్కుపాదం మోపాలి
- సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించి కేసులను వేగంగా దర్యాప్తు చేయాలి
- ఎక్కడా అవినీతికి తావులేకుండా పారదర్శకంగా పనిచేయాలి
- యువతను మత్తు బారిన పడకుండా కాపాడాల్సిన బాధ్యత ఎక్సైజ్ శాఖదే
- మంత్రి జూపల్లి కృష్ణారావు

3



గ్రామీణ అభివృద్ధికి
# సహకార సంఘాలే కీలకం

- దేశ సహకార రంగానికి తెలంగాణ మార్గదర్శిగా కావాలి
- 25.35 లక్షల రైతు కుటుంబాలకు పెట్టుబడి సహాయం, రైతు బీమా కల్పించాం
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

2



# కళాకారులకు జాగృతి మద్దతు

- తెలంగాణ రావడానికి ప్రధాన పాత్ర పోషించిన కళాకారులకు అండగా ఉంటాం
- ఇందిరా పార్క్ వద్ద కళాకారులు చేపట్టే ధర్నాలో తెలంగాణ జాగృతి పాల్గొంటుంది
- తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత



2